క్లుప్తంగా

కాంగ్రెస్ గ్రామ కమిటీల నియామకం

గుర్రంపోడు : మండలంలోని జూనుతుల, మక్కపల్లి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీలను నియమించినట్లు మండల కాంగ్రెస్ పార్టీ ఒక ప్రకటనలో తెలిపింది. జూనుతుల గ్రామ కమిటీ అధ్యక్షుడిగా కుంభం సైదులు గౌడ్, గౌరవ అధ్యక్షుడిగా కంచర్ల జగదీశ్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా మారుపాక వెంకటయ్య, ప్రధాన కార్యదర్శిగా మంకెన రాజశేఖర్‌రెడ్డి, సహాయ కార్యదర్శిగా పగిళ్ల భాస్కర్, కోశాధికారిగా ఉగ్గేపల్లి నర్సింహ్మ, మహిళా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలిగా కూర సైదమ్మ, ఉపాధ్యక్షుడిగా మారుపాక మంగమ్మ, ప్రధాన కార్యదర్శిగా సువర్ణ , రైతు సంఘం అధ్యక్షుడిగా బైరు శ్రీరాములు తదితరులను ఎన్నుకున్నారు. మక్కపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడిగా మానుకుంట్ల సుధాకర్ రెడ్డి, గౌరవ అధ్యక్షునిగా లెంకల అశోక్‌రెడ్డి, ఉపాధ్యక్షునిగా వెంకటయ్య, ప్రధాన కార్యదర్శిగా జగాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అవినీతి ఆరోపణలపై డీఎల్‌పీఓ విచారణ

డిండి : మండల పరిధిలోని పడమటితండా గ్రామపంచాయతీకి మంజూరైన అభివృద్ధి నిధుల డ్రా విషయంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యుల సంతకాలను ఫోర్జరి చేసి సర్పంచ్, గ్రామకార్యదర్శి నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారని ఉప సర్పంచ్‌తోపాటు పలువురు వార్డు సభ్యులు ఫిబ్రవరి నెలలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గురువారం గ్రామ పంచాయతీకి సంబంధించిన రికార్డులను సీజ్ చేసినట్లు డీఎల్‌పీఓ నరసింహరావు తెలిపారు. గ్రామపంచాయతీ వార్డు సభ్యుల ఆరోపణలపై విచారణ చేపట్టి తయారు చేసిన నివేదికను జిల్లా ఉన్నతాధికారులకు అందజేస్తామని డీఎల్‌పీఓ పేర్కొన్నారు. ఈ క్రమంలో ఇరు వర్గాల నడుమ ఘర్షణ వాతావరణం చోటు చేసుకోవడంతోపాటు సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఇరు వర్గాల వ్యక్తులను చెదరగొట్టారు.

ధాన్యంలో తేమ లేకుండా చూసుకోవాలి

మాడుగులపల్లి : రైతులు ధాన్యంలో తేమ లేకుండా చూసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సైదానాయక్ సూచించారు. మండల కేంద్రంలో ఐకేపీ కేంద్రం ఏర్పాటు చేయనున్న స్థలంలో గురువారం ధాన్యం రాశులను పరిశీలించి మాట్లాడారు. 10వ తేదీ తరువాత కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యే అవకాశం ఉందని తెలిపారు. రైతులు ధాన్యాన్ని ఆరబోసి, తాలు వ్యర్థాలు లేకుండా చూసుకోవాలని సూచించారు. గ్రేడు-ఏ ధాన్యానికి ప్రభుత్వం క్వింటాకు రూ.2060 చెల్లిస్తుందని తెలిపారు. వర్షాలు కురిసిన రైతులకు ఇబ్బంది లేకుండా టార్పాలిన్లు అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఈఓలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని వినతి

మిర్యాలగూడ టౌన్ : రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలను కల్పించాలని కోరుతూ గురువారం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాలగాని వెంకటేశ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో వినతిపత్రం అందజేశారు. రైతులు పండించిన పంటలకు రూ.2450లను గిట్టుబాటు ధరలను చెల్లించాలని, అర్హులైన రైతులందరికీ రేషన్ కార్డులు, పింఛన్లు, డబుల్ బెడ్ రూం ఇళ్లు కల్పించాలని, వికలాంగులకు ప్రత్యేక సదరం క్యాంపులను ఏ ర్పాటు చేయాలని కోరారు. బీసీ కార్పొరేషన్ల ద్వారా బీసీ నిరుద్యోగులకు రుణాలను మంజూరు చేయాలని ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు లక్ష్మినారాయణ, వెంకటయ్య, తలకొప్పుల సైదులు, అశోక్, శ్రీను, రమేష్, మైనూర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఏకకాలంలో రుణమాఫీ



మాట్లాడుతున్న శంకర్‌నాయక్

అడవిదేవులపల్లి : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఏకకాలంలో రూ.లక్ష వరకు రుణమాఫీతో పాటు కౌలు రైతులకు రూ.10వేల వరకు ఆర్థిక సాయం అందిస్తామని డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్ అన్నారు. గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన 'హాథ్ సే హాథ్ జోడో యాత్ర' మండలంలోని ములకచర్ల గ్రామంలోకి చేరింది. ఈ యాత్రకు స్థానికులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, దళితుడే సీఎం, ఉద్యోగాల నోటిఫికేషన్లు అని చెప్పి మాయమాటలతో తెలంగాణ ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రూ.400 ఉన్న గ్యాస్ సిలిండర్ రూ.1200లకు పెంచి పేదల ప్రజలపై మోయలేని భారాన్ని మోపిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాదిల శ్రీనివాస్, దామరచర్ల మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ హనుంతు, గుండా శ్రీను, రాంమ్మూర్తి, ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షులు హనుమయ్య ఉన్నారు.

వైభవంగా హనుమాన్ శోభాయాత్ర

మిర్యాలగూడ టౌన్ : విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో గురువారం రాత్రి హనుమాన్ జయంత్యుత్సవాలను ఘనంగా నిర్వహించారు. ముందుగా పట్టణంలోని భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం ఎన్ఎస్‌పీ క్యాంపు శాంతినగర్‌లో గల శ్రీసీతారామాంజనేయస్వామి దేవాలయంలో స్థానిక ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు ప్రత్యేక పూజలను నిర్వహించిన హనుమాన్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు రాయపూడి జగన్‌మోహన్‌రావు, బండారు కుశలయ్య, సుధాకర్, ఉమాకర్‌రెడ్డి, శ్రీను, ప్రవీణ్, రవికుమార్, వేణు, శ్రీనివాస్‌రావు, రతన్‌సింగ్‌నాయక్, పురుషోత్తంరెడ్డి, కౌన్సిలర్ రమాదేవి, లక్ష్మమ్మ పాల్గొన్నారు.

దేవరకొండ : హనుమాన్ జయంతిని పురస్కరించుకొని విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం దేవరకొండ పట్టణంలో శ్రీ వీరహనుమాన్ విజయయాత్రను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని నందీశ్వర్‌నగర్‌లో గల శ్రీభ్రమరాంబ మల్లిఖార్జున స్వామి దేవాలయం నుండి డిండి చౌరస్తా మీదుగా పట్టణంలోని పుర:వీధుల గుండా విజయయాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో వీరహనుమాన్ విజయయాత్ర కనుల పండువగా సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా విచ్చేసిన శ్రీమత్ నందికొండ జగద్గురు కాళహస్త్యాచార్య మహా సంస్థానమ్-శ్రీ గాయత్రి పీఠం పీఠాధిపతులు శ్రీకాంతేంద్ర స్వామి మాట్లాడారు. విజయయాత్ర సందర్భంగా అడిషనల్ ఎస్పీ ప్రసాద్‌తో పాటు దేవరకొండ డీఎస్పీ నాగేశ్వర్‌రావు, ఆరుగురు సీఐలు, 14మంది ఎస్ఐలు, 80 మంది పోలీసు సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్, బీజేపీ, బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

పెద్దఅడిశర్లపల్లి : హనుమాన్ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంతో పాటు మండలంలోని అంగడిపేట ఎక్స్ రోడ్డు హనుమాన్ శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా



మిర్యాలగూడ టౌన్ : హనుమాన్ శోభాయాత్రను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

మండలంలోని పోతిరెడ్డిపల్లి నుంచి ర్యాలీగా బయలుదేరి అంగడీ పేట ఎక్స్ రోడ్డు వరకు, మండల కేంద్రంలో యువకులు శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల యువకులు, భక్తులు పాల్గొన్నారు.

ఆంజనేయస్వామి విగ్రహావిష్కరణ

మాడుగులపల్లి : మండలంలోని మర్రిగూడెం ఆంజనేయస్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన 26అడుగుల స్వామివారి విగ్రహాన్ని హనుమాన్ జయంతి సందర్భంగా గురువారం ఆవిష్కరించారు. గ్రామస్తులంతా హాజరై విగ్రహం వద్ద పూజలు చేశారు. అంతకుముందు ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు కొనసాగాయి. సొంత ఖర్చులతో ఆలయంలో విగ్రహ నిర్మాణం చేపట్టిన మాజీ సర్పంచ్ జూలకంటి అనంతరెడ్డిని గ్రామస్తులు అభినందించారు.

చింతపల్లి : మండల కేంద్రంలో హనుమాన్ జయంతి వేడుకలను గురువారం భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ఘన ంగా నిర్వహించారు. హనుమాన్ విగ్రహాన్ని మండల కేంద్రంలోని శివాలయం నుంచి శోభాయాత్రగా చింతపల్లి ఎక్స్‌రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం ఆంజనేయస్వామి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భజరంగ్‌దళ్ నాయకులు శివర్ల రమేశ్, సతీష్, మోహన్, అభినవ్, యాదగిరి, శ్రీను, వెంకటరమణ, నాగరాజు పాల్గొన్నారు.

డిండి : హనుమాన్ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలో గురువావరం హనుమాన్



దేవరకొండ : హనుమాన్ శోభాయాత్ర నిర్వహిస్తున్న వీహెచ్‌పీ, భజరంగ్‌దళ్ కార్యకర్తలు



చింతపల్లి : అంగడిపేట ఎక్స్ రోడ్ వద్ద ..

శోభాయాత్రను భక్తులు కనుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక చెన్నకేశవ ఆలయం నుంచి డప్పు చప్పుళ్ల నడుమ స్వామివారిని గ్రామ పురవీధుల గుండా ఊరేగించారు. ఈ సందర్భంగా కోలాట బృందం చేసిన ప్రదర్శన పలువురిని ఎంతగానో ఆకట్టుకుంది. ఈ క్రమంలో ఎలాంటి అవంచనీయ సంఘటనలు జరుగకుండా స్థానిక ఎస్ఐ. సైదులు తమ సిబ్బందితో కలిసి బందోబస్తు ఏర్పాటు చేశారు. భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేకల సాయమ్మ కాశన్న, ఉప సర్పంచ్ వెంకటేష్, ఎంపీటీసీలు ఏటి.రాధిక కృష్ణ, బూషిపాక వెంకటయ్య, చెన్నకేశవులు, మల్లయ్య, శ్రీనువాస్‌గౌడ్,జి.శ్రీను, దినేష్,శివాజీ, వెంకటయ్య, సైదా, సురేష్, ఈశ్వరయ్య, విజయ్, మహేష్ పాల్గొన్నారు.

పోడు భూముల విచారణ పూర్తి చేయాలి

● ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ : నియోజకవర్గంలో జరుగుతున్న పోడు భూముల విచారణను త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక ఇన్‌చార్జ్ ఆర్డీఓ జయచంద్రారెడ్డితో కలిసి రెవెన్యూ, అటవీశాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో 30 గ్రామాల్లో పోడు భూములపై విచారణ చేపట్టినట్లు తెలిపారు. ఇందులో ఇప్పటివరకు 15 గ్రామాల్లో విచారణ పూర్తయినట్లు చెప్పారు. మిగిలిన గ్రామాల్లో కూడా వెంటనే విచారణ చేపట్టాలని అధికారులకు సూచించారు. పోడు భూములపై వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి సమగ్ర విచారణ చేపట్టాలన్నారు. పోడు భూముల్లో సాగు చేసుకుంటున్న



సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే

రైతులకు అన్యాయం జరగకుండా చూడాలన్నారు. కలెక్టర్ ఆదేశానుసారం విచారణ త్వరగా పూర్తి చేసి నివేదిక పంపాలన్నారు.ఈ కార్యక్రమంలో డీఏఓ రాధా, తహసీల్దార్లు అనిల్‌కుమార్, గణేష్, డివిజనల్ సర్వేయర్ బాలాజీనాయక్, అటవీశాఖ అధికారులు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల కృషి అభినందనీయం



ఉపాధ్యాయులకు జ్ఞాపికలను అందజేస్తున్న ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

తిరుమలగిరి(నాగార్జునసాగర్): కరోనా లాంటి విపత్కర పరిస్థితులలో కూడా పేద విద్యార్థులకు విద్య దూరం కాకుండా ప్రతి విద్యార్థికి విద్య అందేలా చేసిన ఉపాధ్యాయులు కృషి అభినందనీయమని టీచర్ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని చిల్లాపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఆయన సందర్శించి మాట్లాడారు. 40 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలను నేడు సుమారుగా 90మందికి చేరుకుని ఇతర మండలాల నుంచి కూడా ఆటోలలో ఈ ప్రభుత్వ పాఠశాలకు వస్తున్నారంటే ఉపాధ్యాయుల కృషి, పట్టుదలే నిదర్శనమన్నారు. సెలవు దినాల్లో కూడా పాఠశాలలో విద్యార్థులకు చదువు చెప్పడమే లక్ష్యంగా పనిచేస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తారని కొనియాడారు. బదిలీపై వెళ్తున్నారన్న సమాచారంతో గ్రామస్తులంతా ట్రాక్టర్లపై కలెక్టరేట్‌కు వెళ్లి ఉపాధ్యాయులను బదిలీ చేయవద్దని వేడుకోవడం ఉపాధ్యాయుల పనితనానికి నిదర్శనమన్నారు. పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం పాఠశాల హెచ్ఎం కట్టెబోయిన సైదయ్య, ఉపాధ్యాయులు ఆకావరపు శివప్రసాద్, ఎరనాగుల సైదులులను శాలువాలతో సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ ఈ కార్యక్రమంలో సర్పంచ్ తుడుం రమణముత్తయ్య, యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ల వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు మద్దెల ప్రసాద్, షేక్ జలీల్, గ్రామస్తులు వెంకన్న, కోటయ్య, వీరమ్మ, కృష్ణప్రసాద్, ఖలీల్, నర్సింహా, కల్పన, వసంత, రమ్య, ఇందిరమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఓటు అడిగే హక్కు బీఆర్ఎస్‌కే ఉంది

● ఎమ్మెల్యే నోముల భగత్

త్రిపురారం : రాష్ట్రంలో ప్రజలను ఓటు అడిగే హక్కు ఒక్క బీఆర్ఎస్ పార్టీకే ఉందని నాగార్జున సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ యాదవ్ అన్నారు. గురువారం మండలంలోని అనుము సుశీల నర్సింహారెడ్డి ఫంక్షన్ హాలులో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ 40 ఏళ్ల నుంచి గిరిజనులను ఓటు బ్యాంక్‌గా వాడుకొన్నారని, మండలంలో గిరిజన బిడ్డలకు అన్యాయం జరిగితే గిరిజనులను ఏ నాయకుడు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం లచ్చతండా నుంచి 20 మంది కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్ మాట్లాడుతూ గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా చేసి గిరిజనులే గ్రామాన్ని పాలించుకునే విధంగా చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దేనన్నారు. మండల అధ్యక్షుడు నరేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మన్ పెద్దులు, నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చంద్రా రెడ్డి, మహిళ అధ్యక్షురాలు ధనలక్ష్మీ, జిల్లా నాయకులు విజయేందర్ రెడ్డి, జానయ్య, శ్రీనివాస్ యాదవ్, యూత్ అధ్యక్షుడు రవి కుమార్, శ్రీనివాస్ వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

మార్కెట్ యార్డు పరిశీలన

హాలియా : పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డును ఎమ్మెల్యే నోముల భగత్ పరిశీలించారు. అకాల వర్షాల కారణంగా మార్కెట్ యార్డులోకి వరదనీరు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే భగత్ అధికారులను ఆదేశించారు. అలాగే పట్టణంలోని శ్రీపబ్బతి భక్తాంజనేయ స్వామి ఆల



కండువాలు కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే భగత్

యంలో హనుమాన్ జయంతి ఉత్సవాలసందర్భంగా ఎమ్మెల్యే నోముల భగత్ ఆలయాన్ని సందర్శించి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, మున్సిపల్ చైర్‌పర్సన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య, హాలియా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షుడు ముత్యాలు, కౌన్సిలర్లు వెంకటయ్య, ప్రసాద్‌నాయక్, ఎంపీటీసీ సర్పంచ్ వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌కు నివాళి

అనుముల మండలంలోని కొరివేనిగూడెం గ్రామ మాజీ సర్పంచ్ సీతా సర్వయ్య(70) అనారోగ్యంతో గురువారం మృతి చెందాడు. గ్రామ పంచాయతీ వ్యవస్థ ఏర్పడిన తరువాత కొరివేనిగూడెం గ్రామానికి సీతా సర్వయ్య తొలి సర్పంచ్. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే నోముల భగత్ గ్రామంలోని మృతుడి నివాసానికి వెళ్లి సీతా సర్వయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేరెడ్డి వెంకట్‌రెడ్డి, నాయకులు మేరెడ్డి కృపాకర్‌రెడ్డి, శంకర్, వెంకటయ్య, దైద అంజయ్య, సీతా అంజయ్య, పెరిక శివ, శశి, వంశీ పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములు కాపాడాలని వినతి

దేవరకొండ : నియోజకవర్గంలో ప్రభుత్వ భూములు, కాందీశీకుల భూములు అన్యాక్రాంతం కాకుండా ప్రభుత్వ అధికారులు కాపాడాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు జర్పుల కళ్యాణ్‌నాయక్ డిమాండ్ చేశారు. గురువారం దేవరకొండ ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ గోపిరాంకు ఆయన వినతిపత్రం అందజేసి మాట్లాడారు. దేవరకొండ మండలం శేరిపల్లి రెవెన్యూ గ్రామపంచాయతీ పరిధిలోని కాందీశీకుల భూములు పలువురు అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు ఆక్రమించుకున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో పార్టీ పట్టణ అధ్యక్షుడు గుండాల అంజయ్య, జల్దా భాస్కర్, వినోద్ రాథోడ్, చండీశ్వర్‌రెడ్డి, శంకర్, పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

దేవరకొండ : ఈనెల 9,11వ తేదీల్లో నిర్వహించనున్న ఆత్మీయ సమ్మేళనానికి బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలి వచ్చి విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ పిలుపునిచ్చారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన చందంపేట, నేరేడుగొమ్ము మండలాల ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 9న నేరేడుగొమ్ము మండల ఆత్మీయ సమ్మేళనాన్ని దేవరకొండలోని వైష్ణవి ఫంక్షన్‌హాల్, చందంపేట మండల ఆత్మీయ సమ్మేళనాన్ని దేవరకొండ పట్టణంలోని సాయిశివ గార్డెన్స్‌లో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ×మోదీ హఠావో...దేశ్ కో బచావో' నినాదాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఆయన పార్టీ శ్రేణులను



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

కోరారు. ఈ సమావేశంలో ఆయా మండలాల నాయకులు లోకసాని తిరుపతయ్య, ముత్యాల సర్వయ్య, కేతావత్ బాలు, బాణావత్ హన్మానాయక్, బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, ముక్కమళ్ల బాలయ్య, ఏర్పుల గోవిందు, యాసాని రాజవర్ధన్ రెడ్డి, శంకర్‌నాయక్ ఉన్నారు.

న్యాయవాదులందరూ సమన్వయంతో మెలగాలి

మిర్యాలగూడ టౌన్ : న్యాయవాదులు జూనియర్, సీనియర్ అనే తేడా లేకుండా న్యాయవాదులందరూ సమన్వయంతో మెలగాలని మిర్యాలగూడ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు సీనియర్, న్యాయవాది జి. రామకృష్ణారెడ్డి అన్నారు. గురువారం బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికై నందున వారికి ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎ. స్వర్ణలత నియామకపత్రాలను అందజేశారు. ముందుగా బార్ అసోసియేషన్ పాలక మండలి కార్యవర్గాన్ని ఎన్నికల అధికారి ఏచూరి శ్రీనివాస్, అసిస్టెంట్ ఎన్నికల అధికారులు రడపంగ సతీష్, మంద సైదులు తెలియజేశారు. అనంతరం బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కె. శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా వాకిటి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా ఎంవీ పవన్‌కుమార్, జాయింట్ సెక్రటరీగా ఎం. మల్లేష్, గేమ్స్ కార్యద



బార్ అసోసియేషన్ అధ్యక్షుడికి నియామకపత్రం అందజేస్తున్న న్యాయమూర్తి స్వర్ణలత

ర్శిగా కొంక వెంకన్న, కోశాధికారిగా కామేశ్వర్‌రెడ్డి, లైబ్రరీ సెక్రటరీగా సీహెచ్‌వీడీ ప్రసాద్, మహిళా కార్యదర్శిగా డి. శ్రీదేవి, ఎగ్జిక్యూటివ్ సభ్యుడిగా డి. రాజశేఖర్, బట్టు వెంకటేశ్వర్లు, కె. రామకృష్ణ, రెడ్డిపల్లి సైదులు ప్రమాణస్వీకరం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం బీజేపీనే

మిర్యాలగూడ టౌన్ : బీఆర్ఎస్ ప్రత్యామ్నాయం బీజేపీనని ఆ పార్టీ సాధినేని శ్రీనివాస్‌రావు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ బాణావత్ రతన్‌సింగ్ అన్నారు. పట్టణంలోని అశోక్‌నగర్, హౌసింగ్‌బోర్డుతో పాటు తదితర వార్డుల్లో బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనతరం పార్టీకి కట్టుబడి ఉంటాం అంటూ కార్యకర్తలు, నాయకులు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈకార్యక్రమంలో పట్టణ బీజెపి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దొండపాటి వెంకట్‌రెడ్డి, బంటు గిరి, జిల్లా ఉపాధ్యక్షులు రేపాల పురుషోత్తం రెడ్డి, హన్మంతరెడ్డి, హన్మంతరెడ్డి, రాజీరెడ్డి, కొనేటి సరిత, రమేష్, రామచంద్రారెడ్డి, అంతయ్య, శేఖర్, రవికుమార్, పులి విద్యాసాగర్ ఉన్నారు.

పెద్దవూర : రాష్ట్రంలో టీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం బీజేపీనే అని, 2024లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని బీజేపీ నాగార్జునసాగర్ అసెంబ్లీ కన్వీనర్ చలమల వెంకట్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో బీజేపీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రధాన రహదారిపై ర్యాలీ నిర్వహించి అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు ఏరుకొండ నర్సింహా, జిల్లా ఉపాధ్యక్షుడు సుంకిరెడ్డి నారాయణరెడ్డి, శంకర్‌నాయక్, శంకర్‌రెడ్డి, సరేష్, పద్మ, చెన్నంనేని గంగా, శ్రీను, సుమన్, వీరేశం, మోతీలాల్ పాల్గొన్నారు.

గుర్రంపోడు : మండలంలోని పాల్వాయి గ్రామంలో గురువారం బీజేపీ ఆవిర్భావదినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. పార్టీ ఓబీసీ జిల్లా కార్యదర్శి సాల్వాచారి పార్టీ పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కొమ్ము హరికుమార్, లాలయ్య గౌడ్, శేఖర్, గిరి కిరణ్‌కుమార్ అందుగుల యాదయ్య, పాలోజు శ్రీనివాసాచారి, నేతాల భరత్, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండ : భారతీయ జనతా పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం దేవరకొండలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణం



మిర్యాలగూడ టౌన్ : ప్రతిజ్ఞ చేస్తున్న బీజేపీ నాయకులు

లోని ఆయా వార్డుల్లో పార్టీ జెండాలను బూత్ అధ్యక్షులు ఆవిష్కరించారు. పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు గుండాల అంజయ్య పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కర్నాటి సురేష్,రాష్ట్ర నాయకులు జర్పుల కళ్యాణ్‌నాయక్, లాలూనాయక్, వస్కుల సుధాకర్, గాజుల మురళీ, జల్దా భాస్కర్, సముద్రాల సహదేవ్ రెడ్డి శంకర్, చండీశ్వర్, చిలకరాజు శ్రీను, గీతారాణి, బెలిదె మాధవి, ఇడెం రవి, గణేష్, శంకరయ్య పాల్గొన్నారు.

త్రిపురారం : బీజేపీ అవిర్భావ దినోత్సవ వేడకను త్రిపురారం మండల బీజేపీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో బీజేపీ జెండా ఏగురదేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నర్సింగ్ యాదగిరి, శ్రీనివాస్ రెడ్డి, సామర్లపు నర్సింహా, మేదరి సైదులు, ఓబీసీ అధ్యక్షుడు మేకల రామకృష్ణ, సంతోష్, రాంబాబు, వెంకట్ కోటేష్ పాల్గొన్నారు.

మాడుగులపల్లి : భారతీయ జనతా పార్టీతోనే దేశ సమగ్రాభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ పల్నాటి వెంకట్‌రెడ్డి అన్నారు. బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం మండల కేంద్రంలో ఆ పార్టీ శ్రేణులతో కలిసి బీజేపీ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. అనంతరం నల్లగొండ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాదగోని శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి పార్టీ మండల ఇన్‌చార్జి పోరెడ్డి సురేందర్‌రెడ్డి, సీనియర్ నాయకుడు అంజయ్య కాళ్లు కడిగి పార్టీకి వారు చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండ



దేవరకొండలో బీజేపీ జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు



త్రిపురారంలో బీజేపీ జెండా ఆవిష్కరిస్తున్న అధ్యక్షుడు నర్సింగ్ యాదగిరి

లాధ్యక్షుడు నరసింహ, బండారు ప్రసాద్, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి గడ్డం వెంకట్‌రెడ్డి, నర్సింహగౌడ్, జాన్‌రెడ్డి, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

చింతపల్లి : మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి చెనమోని రాములు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కర్నాటి సురేష్, శివర్ల రమేశ్‌యాదవ్, మహేశ్ పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : మండలంలోని పెండ్లిపాకల గ్రామంలోని బూత్ నంబర్ 135లో భారతీయ జనతా పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు బొడిగె సాంబశివగౌడ్ పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పేర్ల జితేందర్, పాక నగేశ్, చిలువేరు శ్రీధర్, తారయ్య, నెల్లికంటి గోపి, యాదగిరి, అనీల్, కృష్ణ, మధు, చింటూ, అనిల్‌పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లను ప్రారంభించాలి



మిర్యాలగూడ : దామరచర్లలో నిరసన వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

మిర్యాలగూడ : రైతులు ధాన్యాన్ని మార్కెట్‌యార్డుకు తీసుకొచ్చి నెల రోజులవుతున్నా ఇప్పటికీ ధాన్యం కొనుగోళ్లను ప్రారంభించకపోవడం దారుణమని, వెంటనే కొనుగోళ్లను ప్రారంభించాలని మిర్యాలగూడ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం దామరచర్ల మండల కేంద్రంలోని మార్కెట్ యార్డును సందర్శించి రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని పరిశీలించి ఆయన మాట్లాడారు. రైతులకు తాగేందుకు మంచినీటి సౌకర్యం కల్పించకపోవడం సిగ్గుచేటన్నారు. మార్కెట్‌యార్డులో ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయడమే కాకుండా ఐకేపీ కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేకపోతే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గాలం వెంకన్న, సర్పంచ్‌లు అంజిరెడ్డి, బంటు కిరణ్, నాయకులు నాగునాయక్, బాష్యానాయక్, సిద్దునాయక్, గోపాల్, కిషన్, వినోద్, మోహన్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, వినోద్, మస్తాన్, శ్రీను, కోటిరెడ్డి, చంటి, రమేష్, వేణు, నాగయ్య పాల్గొన్నారు.

వేములపల్లి : ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని కాంగ్రెస్ యువజన నాయకులు గంట నర్సయ్య అన్నారు. గురువారం మండలంలోని లక్ష్మీదేవిగూడెం గ్రామంలోని కొనుగోలు కేంద్రంలో రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోతే రైతులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకురాలు మౌనిక, కృష్ణయ్య, కిరణ్, సతీష్, రాంరెడ్డి, శ్రీను, సైదులు, నాగిరెడ్డి, యుగంధర్, లింగారెడ్డి, లింగయ్య, లింగమ్మ, అంజలి, యశోద, పాల్గొన్నారు.

'ఉపాధి' పనులు గుర్తించాలి

మిర్యాలగూడ : మండలంలో ఉపాధిహామీలో భాగంగా కొత్త పనులను గుర్తించి, అంచనాలను తయారు చేయాలని ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి అన్నారు. గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రతి గ్రామపంచాయతీలో కమ్యూనిటీ ఫిష్ పాన్‌సైటను గుర్తించాలని, ప్రతి రోజు 150మంది కూలీలతో పని చేయించాలన్నారు. ఉపాధిహామీలో నిర్వహించే పనులకు కొలతల ప్రకారం చేయించి ప్రతి ఒక్క కూలీ రూ.272 కూలి గిట్టే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో గ్రీన్ ప్లాన్ ప్రకారం మొక్కలను ఎంపిక చేసుకొని నర్సరీలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వీరారెడ్డి, ఇన్‌చార్జ్ ఏపీఓ కళావతి, టీఏలు, పంచాయతీ కార్యదర్శులు, ఎఫ్ఏలు ఉన్నారు.

సమన్వయంతో పనిచేస్తేనే అభివృద్ధి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ సునీత

వేములపల్లి : అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తేనే మండలం సమగ్రాభివృద్ధి చెందుతుందని ఎంపీపీ పుట్టల సునీత అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో జెడ్పీటీసీ ఇరుగు మంగమ్మతో కలిసి ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రస్తుతం వేసవి కాలం అయినందున గ్రామాల్లో ప్రజలు తాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు సూచించారు. అదేవిధంగా గ్రామాల్లో విద్యుత్ కోతలు నివారించాలని అధికారులను ఆదేశించారు. మొల్కపట్నం గ్రామంలో నిర్మించిన డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లను లబ్ధిదారులకు అందేలా అధికారులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గోవర్ధని, ఎంపీడీఓ అజ్మీరాదేవిక, తహసీల్దార్ వెంకటేశం, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ సురేష్, డీఈ సంపత్, ఎంపీటీసీలు వీరయ్య, శ్రీరాంరెడ్డి, చైతన్య, రాములమ్మ, లలిత, సర్పంచ్‌లు పద్మ, వెంకట్‌రెడ్డి, రాజు, ఝాన్సీ, సూపరింటెండెంట్ నర్సింహా, వైద్యాధికారి సుచరిత, ఏఓ రుషేంద్రమణి, పశువైద్యాధికారి సందీప్, ఏఈలు ఆది నారాయణ, చిన్యానాయక్, శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.